2023లో పలాసను అభివృద్ధి శకంగా మారుస్తా : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి 2023 ఏడాదిని అభివృద్ధి శకంగా మారుస్తానని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం పలాస ప్రగతి భవన్‌లో నియోజకవర్గ ప్రజలు, అధికా రులు, పార్టీ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో 2023 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నియోజకవర్గ కేలం డర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపీ ప్రభుత్వం అధికారంలోకి నాలుగేళ్లల్లో చేసిన పాలన దేశ స్థాయిలో ఆదర్శంగా ఉందన్నారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేస్తున్న తీరు ఆదర్శనీయ మన్నారు. రాజకీయాలకతీతంగా పలాస నియోజ కవర్గాన్ని, ప్రజలకు సేవా చేయాలనే సంకల్పంతో గత నాలుగేళ్లుగా పని చేస్తున్నామని అన్నారు. ఏడు దశబ్దాల కాలంలో నియోజకవర్గాన్ని పట్టి పీడుస్తున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి వంద లాది కోట్లు రూపాయలు ఇప్పటికే కేటాయించా మని, ఇందులో కిడ్నీ పరిశోధన కేంద్రం, శుద్ధజల ప్లాంట్, మౌళిక వసతుల కల్పన వంటి సమస్యల పరిష్కారం మరో 6 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం 8 గంటలకే పలాస నియోజకవర్గం నుంచి నలుమూలల నుంచి భారీగా తరలి వచ్చారు. ఈ వేడుకల్లో పలాస నియోజకవర్గ పరిధిలోని రెవిన్యూ, పోలీస్, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలతో పాటు వైసిపీ నేతలు పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, బల్లయ్య, ఎఎంసి చైర్మన్ వివి సతీష్, దువ్వాడ మధుకేశ్వరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, వైసీపీ మండలాధ్యక్షులు పైల చిట్టి, వైసీపీ నాయకులు చింతాడ మాధవరావు, ఉంగసాయి కృష్ణ, మామిడి నర్సింహమూర్తి, పోతపల్లి హరి, బోర బుజ్జి భగవతి, హనుమంతు రామ్మోహన్‌దొర పాల్గొన్నారు

సామాజిక బాధ్యతలో భాగం పింఛను పంపిణీ

రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పింఛను కానుక ను ఈ ఏడాది ఆరంభంలోనే పంపిణీ చేయడం, ఇక్కడి నుంచి ఏడు రోజుల పాటు పింఛను వారోత్సవాల నిర్వహణకు సంబంధించి రూపుదిద్దిన ప్రణా ళికను అమలు చేయడం ఆనందంగా ఉందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, వారికి నూతన సంవత్సర ఆరంభ వేళ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రారంభం రోజు రూ.2,750 పింఛన్‌ను లబ్ధిదారులు అందుకుంటున్నారని, గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ప్రభుత్వంలో రూ.1,000 ఉన్న పింఛన్‌ను వైయస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టగానే రూ.2,250 కు పెంచారన్నారు. క్రమక్రమంగా 2022 జనవరిలో రూ.2,500కు, ఈ జనవరి నుంచి రూ.2,750కి పెంచుకుంటూ వచ్చారని, సామా జిక బాధ్యతలో భాగంగా పింఛను పంపిణీకి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పింఛను కారణంగా ఎందరో అభాగ్యులకు ఆర్థిక భరోసా దక్కుతుందని చెప్పారు. అర్హులవ్వరైనా సరే వారికి బాధ్యతగా పింఛను అందించేందుకు వలంటీరు వ్యవస్థ ఉందని,వీరికి అనుబంధంగా సచివాలయ కార్యదర్శులు, గృహ సారథులు పనిచేసి, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేస్తారని తెలిపారు. అందుకు తగ్గ విధంగా సంబంధిత యంత్రాంగం వారికి తోడుగా నిలుస్తుందని అన్నారు. 30 మంది డప్పు కళాకారులకు కూడా పెంచన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీనివాస్, ఎంపిడివో రఘు, ఈవోపిఆర్డీ సూర్యనారాయణ, అంబటి శ్రీనివాసరావు, బాణాలు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో...

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఉదయం ఎనిమిదిన్నర.... ఏమిటీ ఇంకా వెలుతురు రాలేదు! నిద్రలేచి కళ్ళు నలుపుకుంటూ వాకిట్లో అడుగు పెడితే అంతా మంచు మయం. ఆదివారం ఉదయం అంతటా పొగమంచు కమ్మేసింది. కోటబొమ్మాళి, కొత్తపేట గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో రోడ్డెక్కితే ఎదురుగా ఏమొస్తుందో తెలియని విధంగా మంచు దారులను కమ్మేసింది. బుధవారమే. ఉదయం 5.30 గంటలకు ఒక మోస్తరుగా ప్రారంభమైన మంచు ఏడు గంటల నుంచి క్రమేపీ 8.30 గంటల వరకు పెరిగిపోయింది. ఇళ్లు, పంట పొలాలు, వాహనాలను మంచు ముంచెత్తింది. రోడ్లు మంచుతో నిండి పోవడంతో ఎదురుగా ఎవరొస్తున్నారు! ఏ వాహనం వస్తోందో తెలియని పరిస్థితుల్లో వాహనచోదకులు లైట్లు వేసుకుని మరీ వెళ్లాల్సి వచ్చింది. క్రమేపీ 9 గంటలకు తగ్గుముఖం పట్టి మంచుతెర

తొలగింది. పంట పొలాలతో పాటు గ్రామాల్లో ఇళ్లను, దారులను మంచు కమ్మేయడంతో ఆహ్లాదకర దృశ్యాలు కనువిందు చేశాయి. ఆ మంచు దృశ్యాలు ఇలా....

జనసంద్రంగా మారిన సముద్రతీరం

విశాలాంధ్ర-కవిటి: ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని మండలంలోని పుక్కళ్ళ పాలెం, కొత్తపాలెం, ఇద్దివానిపాలెం తదితర గ్రామాల సముద్రతీరంలో జనసంద్రంగా మారాయి. ఆదివారం సెలవు దినం ఆపై ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో ఉదయం నుండి చుట్టుప్రక్కల గ్రామాల తో పాటు ఒరిస్సా నుండి కూడా అధిక సంఖ్యలో సందర్శకులు సముద్ర తీరానికి చేరుకుని వంటావార్పు లతో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్ పోలీసులు కవిటి పోలీసులు తీరంలో గస్తీ కాస్తు భద్రత ఏర్పాటు చేశారు.

ధర్మానను కలిసిన పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్, జిల్లా ఎస్పీ జీఆర్. రాధిక, జేసీ నవీన్ లతో పాటు పలువురు అధికారులు రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పెంచిన పింఛన్లు జనవరి నెల నుంచి 2750 రూపాయలు పెంపు వలన గ్రామాల్లో సంక్రాంతి సంబరాల వాతావరణం నెలకొందని మెట్టూరు సర్పంచ్ లింగాల సంధ్యరాణి అన్నారు. వాలంటీర్ల ద్వారా ఆదివారం ప్రతిఒక్క పింఛన్లుదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జోగి అప్పారావు, కన్వీనరు ఎస్.మోహనరావు, యువ నాయకుడు గుంట చక్రి, లండ శ్రీను, ఎంపిటిసి సురేఖలు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తమతమ అభిమాన నాయకులకు కలిసి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ఆదివారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడులకు తమ అభిమాన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నిమ్మాడలో కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్‌కు మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఆయా పంచాయతీ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ఆయా గ్రామాల ప్రజలు శు భాకాంక్షలు తెలియజేశారు.

పేదలకు 'మేమున్నాం' సాయం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటకు చెందిన మేమున్నాం స్వచ్ఛంద సంస్థ ఆదివారం అనేక మంది పేదలకు అండగా నిలుస్తూ సహాయం అందించింది. సోంపేట పట్టణంలో తోడు నీడ లేక ఒంటరి జీవితం గడుపుతున్న పలువురు వృద్ధులకు, అనాథలకు సంస్థ సభ్యుడు సానా మధు సహకారంతో 50 మందికి రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. కొంత మందికి దుప్పట్లు కూడా అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు తెలుకల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి పి.రాము,ఆర్.దేవేంద్ర, ఎం.తిరుపతి, సతీష్, నాగరాజు, మోహన్ తొరాయి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కలమటకు పలువురు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గ టీడీపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వేంకట రమణ మాతల ఆయన గృహంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకులు ఘనంగా జరిగాయి, ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పాతపట్నం, మెలియపుట్టి, హిరమండలం, ఎల్.ఎన్.పేట, కొత్తూరు మండలాలు నుండిటీడీపి శ్రేణులు, ముఖ్య నాయకులు తెల్లవారిన నుండే చేరుకొని పుష్ప గుచ్ఛాలు, బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరికి కలమట స్వీట్స్‌తోపాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

భూమి, భుక్తి, బానిసత్వ విముక్తి కోసం సీపీఐ సుదీర్ఘ పోరాటం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వం విముక్తి కోసం సుదీర్ఘ పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందని పలువురు వక్తలు అన్నారు. సీపీఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా కోట బొమ్మాళి మండలం తులసిపేట దళితవాడలో ఆదివారం జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యడ్ల గోపి, జిల్లా సమితి సభ్యులు అనపాన షణ్ముఖ రావులు మాట్లాడుతూ హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పేద, మధ్య తరగతి ప్రజలు, కార్మిక, కర్షక, ఉద్యోగ, కష్ట జీవుల హక్కులకై పోరాడింది సీపీఐ అన్నారు. పేదలకు ఇళ్ళు, దున్నేవానికి భూమి, కార్మిక, ఉద్యోగ హక్కుల సాధనకు వీరోశిత పోరాటాలు చేసిన ఘనత సీపీఐ అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలు ఫలితంగా పోరాడి రాజ్యాంగం ద్వారా పొందిన కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజల హక్కులను నేటి పాలకులు హరించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త, సామాజిక కార్యకర్త గురువెల్లి నారాయణ, సీపీఐ నాయకులు పాల పోలారావు, బసవల అప్పారావు, చిట్టి సింహాచలం, దేవాది రామకృష్ణ, కిర్రి శకుంతలమ్మ, కొల్లి చామంతి, తోట చిన్నారావులతో పాటు గ్రామ దళితులు, పిల్లలు, యువకులు, కార్మికులు పాల్గొన్నారు.

డి.హెచ్.పి.ఎస్ కృషి ఫలితమే డప్పు కళాకారులకు పెన్షన్లు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: దళిత హక్కుల పోరాట సమితి కృషి ఫలితంగా డప్పు కళాకారులకు పెన్షన్లు మంజూరు అయ్యాయని పలువురు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం మండలం పాత్రునివలస గ్రామానికి చెందిన దళిత డప్పు కళాకారులకు గత మూడేళ్ళుగా కరోనా కారణంగా వృత్తి రీత్యా పనులు లేక మరో ప్రక్క పెన్షన్ అందక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరందరూ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు యడ్ల గోవి, పాల పొలారావు, బలగ రామారావులను సంప్రదించారు. జిల్లా, రాష్ట్ర కమిటీల సూచనలు మేరకు సచివాలయం నుండి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల వరకూ తరచూ కలుస్తూ ఎప్పటికప్పుడు కావలసిన పత్రములు అందిస్తూ సమన్వయంతో కృషి చేశారు. దీంతో పదమూడు మంది డప్పు కళాకారులకు నెలకు మూడు వేలు రూపాయిలు పెన్షన్ చొప్పున మంజూరు అయ్యింది. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తన కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్లు ఆదివారం నాడు పంపిణీ చేశారని లబ్ధిదారులు తెలిపారు.

మూలపేటలో ఘనంగా క్రీడా పోటీలు

విశాలాంధ్ర-పోలాకి : నూతన సంవత్సర సందర్భంగా మూలపేటలో ఏర్పాటుచేసిన క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రియాగ్రహారం పంచాయతీ మూలపేట గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా కార్యక్రమాలలో జిల్లా నెహ్రూ యువ కేంద్రం, స్థానిక వివేకనంద యువజన సంఘం సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో పలు గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కబాడీ వాలీబాల్ రన్నింగ్ వంటి క్రీడలు నిర్వహించగా కబడ్డీ విన్నర్ చిన్న వెంకటాపురం రన్నర్ గంగుపేట వాలీబాల్ విన్నర్ చిన్న హరిచంద్రపురం రన్నర్ తులసిపేట కాలనీ 100 మీటర్ల రన్నింగ్ పోటీలలో ప్రథమ బహుమతి తరుణ్ ద్వితీయ బహుమతి కె రాము విజేతలుగా నిలిచినట్లు మండల నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త జి ఉమామహేశ్వరరావు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులైన విజేతలకు ఉపాధ్యాయులు మూల వేణుగోపాలరావు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో యువకులు మూల ప్రభాకర్ రావు, గణపతి రావు, రమేష్ మస్తులు పలువురు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సంబరాల్లో శ్రీకాంత్

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : రాష్ట్రతూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శ్రీకాకుళం స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.కేక్ కట్‌చేసి, పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్‌తోపాటు ఎల్ఎన్‌పేట, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం, మెలియాపుట్టి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయుకులతో, ప్రజాప్రతి నిధులు, అధికారులు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈఏడాది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నూతన సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు జరగాలని ఆయన ఆకాక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన పాలన అందిస్తున్నారని, పేదల పాలిట పెద్దన్నగా నిలుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలతో పాటు నవరత్నాల అమలుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద పీఠ వేశారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదల కళ్లల్లో ఆనందన్ని సంతోషాన్ని అందించిన ముఖ్యమంత్రికి కృఙ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంబరాం పంచాయితీ కిలారి వెంకటరమణ, బైరి ఆనందరావు, అర్జునరావు, గేదెల శ్రీనివాసరావు, లీలాద్రినాయుడు, విశ్వేశ్వర రావు, ముద్దాడ రఘుపతి, కళ్యాణ దాలెప్పడు, బుక్క చంద్రరరావు, పైల తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ గవర్నెన్స్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎగ్జిక్యూటివ్ పెరసెప్షన్స్ కార్పొరేట్ గవర్నెన్స్ ప్రాక్టీసెస్ ఆఫ్ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అనే అంశంపై డాక్టర్ బి దుర్గాప్రసన్న రాసిన పుస్తకాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో సబ్జెక్ట్ కాంట్రాక్ట్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న దుర్గా ప్రసన్న కార్పొరేట్ గవర్నెన్స్‌లో సేవలందిచేవారికి ఉపయోగపడేలా ఈ పుస్తకాన్ని రాశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్పొరేట్ గవర్నెన్స్ అమలుతీరు, విధివిధానాలు, ఎగ్జిక్యూటివ్ అభిప్రాయాలను ఈ పుస్తకంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ పాలకమండలి సభ్యుడు డాక్టర్ బుడుమూరు రాజేష్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం... భర్త ఫిర్యాదు

విశాలాంధ్ర- కొత్తూరు : మండలం మెట్టూరు బిట్2 వంశధార నిర్వాసి తులకాలనీకి చెందిన పొద్దిని రజిత(35) వివా హిత శనివారం (31-12-2022) నుండి కనిపించలేదని ఆమె భర్త పొద్దిని గోపినాయుడు ఆదివారం కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ ఏం.గోవింద్ మీడియాకు తెలిపారు. భామిని మండలం పెద్ద దిమిలి గ్రామంలోనున్న బంధువులు యింటికి వెళ్లొస్తానని చెప్పి వెళ్లింది తిరిగి రాలేదు ఆమె ఫోన్‌కు ఫోన్‌చేస్తే స్విచాఫ్ అయిందని భర్త తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తీరా బంధువులు ఇంటికి కూడా వెళ్ళలేదు అని తెలియడంతో ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్.ఐ తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎఐ తెలిపారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కంచిలి : వార్షిక క్యాలెండర్‌ను ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాలా (లల్లు) చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ఎంతో విలువలతో కూడిన పత్రిక అని అన్నారు. మీడియా ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని, ప్రజలను చైతన్యం చేసే దిశగా ఉండాలన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచ్ లు, డొక్కా రి బలరాం, పొందల ఢిల్లీ రావు, గణప సింహాచలం, లోకనాథం, ఎంపీటీసీ లు బొండడా వైకుంఠ రావు, మాదిన ప్రదీప్, రట్టి

పింఛన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం గుణ బద్ర గ్రామంలో జనవరి నెల కు సంబంధించి వైస్సార్ కానుక పింఛన్ల ను ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. హామీ ఇచ్చిన ట్లు 2500 నుండి 2750 రూపాయిలకు పింఛన్లు మొత్తాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచింది అని ఎమ్మెల్యే శాంతి అన్నారు. రాష్ట్రంలో అమలుజరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఇంకే రాష్ట్రంలో అమలు జరగడం లేదు, అని ఆమే అన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కల్లెపల్లి వాణి పీఏసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ, వైసీపీ నాయకులు కె.వైకుంటరావు పలువురు పాల్గొన్నారు.

సిరిపురం ఇంట అట్టహాసంగా న్యూ ఇయర్ వేడుకులు

విశాలాంధ్ర-కొత్తూరు : విద్యావేత్త, పాతపట్నం నుండి రానున్న ఎన్నికల్లో పోటీ చెయ్యాలని ని ర్ణయం తీసుకున్న సిరిపురం ఇంట ఆదివారం నూతన సంవత్సర వేడుకులు అత్యంత ఘనంగా జరిగాయి.అభిమానులు, రాజకీయాలుకు ఆతీతంగా పెద్ద ఎత్తున నాయకులు నుండి సామాన్యులు కూడా వచ్చి సిరిపురం కూ పుష్ప గుచ్ఛాలు ,బొకేలు ఇచ్చి ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు ఉదయం నుండి వచ్చిన వారికి టిఫిన్లు, మధ్యాన్నం వచ్చిన వారికి వెజ్, నాన్ వెజ్ తో బోజనాలను కూడా సిరిపురం కార్యాలయం భారీగా ఏర్పాటు చేశారు.

డాక్టర్ కోదండరాంకు శుభాకాంక్షల వెల్లువ



విశాలాంధ్ర-సోంపేట : వైకాపా నేత కెజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉలాల కోదండ రాంకు నూతన సంవత్సర సందర్భంగా సోంపేట లో అనేక మంది పెద్దసంఖ్యలో శుభాకాంక్షలు చెప్పారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందించి ఈ ఏడాది అన్ని రంగాల్లోను మరింత ఉన్నతి సాధించి పేదలకు అండగా నిలవాలని కోరారు.

వైఎస్ఆర్ పింఛన్ కానుక పోస్టరు విడుదల చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పెంచిన వై.ఎస్.ఆర్ పింఛను కానుక గోడ పత్రికను, ముఖ్యమంత్రి సందేశం కరపత్రాలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా వై.ఎస్.ఆర్. పించనును రూ.2500/-ల నుండి రూ.2750/-లకు పెంచిన సంగతి విదితమే. జనవరి నుండి పింఛను పెంచినట్లు తెలియజేసే గోడపత్రికలను, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డా. డి.వి.విద్యాసాగర్, పరిపాలన అధికారి దొర తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్.ఆర్ వంశధార వయోడెక్టు పరిస్థితి అధ్వానం

- భయాందోళనకు గురవుతున్న స్థానిక ప్రజలు...
- నిపుణుల నివేదిక ఏమైంది..?

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో అత్యంత ప్రతీష్టాత్మకంగా దేశం గర్వించబడే విధంగా చేపట్టిన జలవనరుల శాఖ వంశధార వయోడెక్ ప్రోజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకొని కూలెందుకు సిద్ధంగా ఉంది. జిల్లాలో గల ఆమదాలవల, శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని గల రైతులకు వంశధార నది నుండి సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రోజెక్ట ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వంశధార వయోడెక్ ప్రోజెక్టు పర్యవేక్షణ కొరవడి ఎక్కడికక్కడ బీటలవారింది. జల వనరుల శాఖ అధికారులు,వంశధార అధికారులు,రెవెన్యూశాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు శ్రీకాకుళం అర్బన్ డవలప్మెంట్ అధికారులు అగ్నిమాపక శాఖ అధికారులుమత్య శాఖ అధికారులు స్టేట్ హైవే శాఖ అధికారులు కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు నిర్లక్ష్యం, అవగాహన లోపం పర్యవేక్షణ లేని కారణంగా ప్రతిష్టాత్మకమైన వయోడెక్ట నేడు శిథిలావస్థకు చేరుకుంది. వంశధార వయోడెక్ బీటలు వారుతూ ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. శిథిలావస్థకు చేరుతూ కూలిపోయే పరిస్థితి దాపురించింది. ఆమదాలవలస రైల్వే ట్రాక్ దగ్గర ఉన్న వంశధార వయోడెక్ అండర్ వే లో మట్టి పూడిక పేరుకు పోతున్న అధికారులు కనీసం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. స్థానిక రైతులు వయోడెక్ నుండి సాగునీరు మరల్చడముతో వయోడెక్ లో కదలికలు వచ్చి కూలిపోయే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.వయోడెక్ పిల్లరులకు, పైన ఉన్న స్లాబ్ బ్రిడ్జికు సంబంధం లేకుండా తప్పిపోవడం వలన వయోడెక్ కూలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలికాం నుండి హిరమండలం బత్తిలి వరకు పోయే స్టేట్ హైవే కి అనుసంధాన ముగా నాలుగు రోడ్లు కూడలితో వంశధార వయోడెక్ ఏర్పాటు చేయడం జరిగింది.

మెట్టక్కివలసకు వెళ్ళే రహదారి గెదలవాని పేటకు, హిరమండలం కు, నేషనల్ హై వే కు వెళ్లే నాలుగు రోడ్ల కూడలితో వయోడెక్ నిర్మాణం చేయడం జరిగింది. ఈ వయోడెక్ కూడలి ప్రాంతంలో వయోడెక్ నిబంధనలు ఖాతరు చేయకుండా ఆమదాలవలస, శ్రీకాకుళం రెవెన్యూశాఖ అధికారులు, మునిసిపల్ శాఖ అధికారులు శ్రీకాకుళం అర్బన్ దవలప్మెంట్ అధికారులు నిర్లక్ష్యం, కొందరి చేతివాటం, నేతల ప్రోత్సాహము ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానికులు వాపోతున్నారు. స్థానికంగా ఇళ్ల నిర్మాణం మరియు రియల్ వెంచర్లు ఈ పరిస్థితికి కారణ భూతాలుగా ఉన్నాయి.వయోడెక్ రక్షణ గా ఉన్న గోడలను తప్పుడు ధ్రువ పత్రాలతో కొంతమంది మాఫియా వారు జేసిబి లతో పగలు గోదుతున్న పట్టించుకోకుండా ఉన్న స్థానిక అధికారులు తీరు పలు విమర్శలకు దారి ఇస్తుంది.ఈ రక్షణ గోడలు నాశనం అగుట వలన వయోడెక్ పిల్లరు లో అలజడి వచ్చి వయోడెక్ కూలిపోయే పరిస్థితి ఏర్పడింది.అలాగే స్థానిక ద్విచక్రవాహనంపై వస్తున్నవారు ఈ బురద వలన తరుచుగా ప్రమాదాలకు గురి అవుతున్నారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా రక్షణ గోడలపై చెత్త మొక్కలు, రోడ్లు పై మురుగు నీరు, రోడ్లు పై నాచు, పరిసర ప్రాంతాల్లో దుర్గంధం,కాలుష్య ప్రభావం కారణంగా తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వంశధార వయోడెక్ కూలిపోతే శ్రీకాకుళం నియోజకవర్గం పరిధిలో ఉన్న రైతులకు చెరువుల చేపల పెంపకము దారులకు తీవ్రస్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతీష్టాత్మకముగా దేశం గర్వించబడే విధంగా చేపట్టిన జలవనరుల శాఖ వంశధార వయోడెక్ ప్రోజెక్టు ఎలా రక్షితం అవుతుందో చూడాలి మరి.

- నిపుణుల నివేదిక ఏమైంది... ఇటీవల కాలంలో బీటలు వారిన వయోడెక్ట్ అన్న శీర్షికలో పత్రికలలో వార్తలు వచ్చిన ప్రతిప వయోడెక్ నిపుణుల కమిటీ పరిశీలన చేసి నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించారు. నివేదిక అందించి ఏడాదిన్నర గడుస్తున్న నేటికీ ఎటువంటి పనులు చేపట్టకపోవడం గమనార్హం. ఆసియా ఖండంలోని రెండవదైన వయోడక్టుపై పాలకులు అధికారులు నిర్లక్ష్యం వహించడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. స్థానిక రైతాంగానికి సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వయోడెక్టను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

- వయోడక్ట్‌ను పరిశీలించిన బీజేపీ నేతలు..

ఆమదాలవలస రైల్వే ట్రాక్ సమీపంలో గతంలో నిర్మించిన వంశధార ప్రాజెక్టు వయాడక్ట్ నిర్మాణం, నిర్వహణ లోపాల కారణంగా ప్రమాదకరంగా మారిందని, చాలా చోట్ల ఛానల్స్, పిల్లర్లపై పక్కకు తొలిగిపోయాయని బిజెపి శ్రీకాకుళం అసెంబ్లీ కన్వీనరు చల్లా వెంకటేశ్వర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నిచోట్ల కేవలం నాలుగు ఇంచీల సపోర్టుతో ఉన్నాయని, నీటి ఉధృతి పెరిగితే, ప్రమాదం జరిగే విధంగా పక్కకు జరిగిపోయాయని, ప్రమాదం జరిగితే సమీప గ్రామాల ప్రజలు ఇబ్బంది పడతారని, వెంటనే వంశధార ప్రాజెక్టు అధికారులు పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వయాడక్ట్ పరిశీలించిన వారిలో చల్లా వెంకటేశ్వర రావుతో పాటు శ్రీకాకుళం అసెంబ్లీకి చెందిన బిజెపి శ్రీకాకుళం రూరల్ మండల అధ్యక్షుడు ఇప్పిలి సీతరాజు, బిజెపి సీనియర్ నాయకుడు సాధు కిరణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి చిట్టి తవుడు, కిసాన్ మోర్చా నాయకుడు భైరి అప్పారావు, సాధు మల్లేశ్వర రావు, జనసేన నాయకులు తాటిరాజుల కూర్మారావు తదితరులు ఉన్నారు.

కోటి ఆశలు... కొత్త ఊసులు

నేతల ఇళ్ల వద్ద అభిమానుల కోలాహలం

విశాలాంధ్ర-పలాస : కాలచక్రం గిర్రున తిరిగి పోయింది. 2022కు ఘన వీడ్కోలు పలికి, 2023 కొత్త సంవత్సరానికి అపూర్వంగా స్వాగతం పలికారు. ఈ పాత కొత్తల ప్రక్రియ అంతా ప్రతీ ఏటా కనిపించే సంబరమే, సందేశాల్లో చెప్పినట్లుగా "హ్యాపీ న్యూ ఇయర్" ఆనందంగా గడిచి పోవాలంటే ప్రతీ వారు ఏదో ఒక లక్ష్యం నిర్దేశించుకోవాలి. పాత కాల నిర్ణయ పట్టిక మారినట్లుగానే నలుగురికి నష్టం కలిగించే చర్యలను మానుకోవాలి. ప్రయోజనం కలిగించే పనులకు శ్రీకారం చుట్టాలి. సమాజంలో భాద్యత కలిగిన వ్యక్తులంతా కర్తవ్య నిర్వహణలో రాజీ పడొద్దు. కొత్త సంవత్సరంలో ఇలా ఉండాలని మంచి మనస్సుతో నిర్ణయానికొస్తే అనుకున్నట్లుగానే సంతోషంగా సాగిపోతుంది. 2020లో ఇలా ఉందాం... ఇలా చేద్దాం... మంచి దారిలో నడుద్దాం... సత్ప్రవర్తనతో మెలుగుదాం... అంటూ మంచి నిర్ణయం తీసుకుంటే జీవితం ఎంత ఆనందమయంగా ఉంటుందో తెలుస్తోంది.

2023కు ఘన స్వాగతం : 2023 నూతన సంవత్సర వేడుకలు శనివారం అర్ధరాత్రి నుండే ప్రారంభమయ్యాయి. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అంతా సిద్ధమయ్యారు. 2023 జనవరి 1న మిత్రులు, అభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు విద్యాలయాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పూల బొకేలు, పలు రకాల పండ్లు, స్వీట్ దుఖాణాల్లో వివిధ సైజుల్లో కేక్‌ల విక్రయాలతో పట్టణంలో సందడిగా కనబడింది. ఆత్మీయతకు, అభిమానానికి, గుర్తుగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్య కూడల్లో శనివారం సాయంత్రమే రద్దీ కనిపించింది. ఒకప్పుడు గ్రీటింగ్ కార్డులు, బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే సాంప్రదాయం ఉంది. అయితే మారుతున్న కాలానుగుణంగా ఈ సాంప్రదాయం కాస్త తగ్గినట్లు కనిపించింది. ఎస్ఎమ్ఎస్‌లు, వాట్సాప్, ఫేస్‌బుక్, నెట్ తదితర సాంకేతిక పరిజ్ఞానం వెల్లివెరిసింది.

నేతల ఇళ్ల వద్ద కోలాహలం : నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఆదివారం పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతల ఇళ్ల వద్ద మరియు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద కోలాహలం చోటు చేసుకుంది. ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ కార్యకర్తలు, నాయకులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు కౌన్సిలర్‌లు, మిత్రులు, అభిమానులు, మున్సిపల్ ఉద్యోగులు ఇంటి వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర టీడీపీ బి.సి సెల్ అధ్యక్షులు లొడగల కామేష్ యాదవ్‌ను శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి కార్యకర్తలు, ఆరో వార్డు ప్రజలు, అభిమానులు, యాదవ సంఘ నాయకులు కార్యాలయానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపి, బిజెపి నాయకులు డాక్టర్ కణితి విశ్వనాథంను ఆయన స్వగృహం వద్ద అబిమానులు, బిజెపి కార్యకర్తలు, ఉద్యోగులు, కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా డాక్టర్ వి కణితీస్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహర్, సిబ్బంది శ్రీదేవి, రవికుమార్‌లు తీసుకొచ్చిన 2023 నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రముఖ శస్త్రచికిత్స వైద్య నిపుణులు దువ్వాడ జీవితేశ్వరావు ఇంటి వద్ద ఆయన అభిమానులు, అనుచరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు వజ్జ బాబురావు ఇంటి వద్ద కూడా ఆయనకు అభిమానులు, టిడిపి కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణదొర కళాశాల డైరక్టర్ హనుమంతు వెంకటరావు ఇంటి వద్ద ఆయనకు పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిది వివిధ గ్రామాలకు చెందిన నేతలు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ ఇంటి వద్ద పలాస మండలానికి చెందిన రైతాంగం, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. పలాస ఆర్టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ నేతలు తీసుకొచ్చిన కేక్ కట్ చేసి ఆయన వేడుకలు ప్రారంభించారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు వివిద కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ ఇంటి వద్దకు వెళ్లి కార్మిక సంఘాల సభ్యులు, వ్యాపారస్థులు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీషాకు వజ్జ బాబూరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మందసలో : మందస మండలంలో నూతన సంవత్సర వేడుకులు ఆదివారం ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ స్వగ్రామాలైన బాహడపల్లి, రామరాయి గ్రామాల్లో, మందస తహశీల్దార్, ఎంపిడివో, ఎ.టిడబ్ల్యు.వో కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మకు ఎంపిడివో వాయిలపల్లి తిరుమలరావు, తహశీల్దార్ బి.పాపారావు, మండల స్థాయి అన్ని శాఖాధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడివో, తహశీల్దార్‌కు మండలంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులు, ఇతర శాఖాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మందస మండల ఎపిటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్లును ఎం.ఇ.వో ఎం.లక్ష్మణరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గవ్వ భీమారావు, నల్ల ఢిల్లీశ్వరరావు, దున్న చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : మండలంలోని మండల ఎంపిడివో, తహశీల్దార్, ప్రజాప్రతినిధులు, ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపి కేకలు కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నీలవేణి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు కలిసి మెలిసి ఆనందంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ కె.మల్లేశ్వరరావు, భాస్కరరావు, సూరి ఎంపిటిసి కామేశ్వరరావు, డోకులపాడు సర్పంచ్ సరిత, డొంక ఉషారాణిలు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేడుకలలోనే పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో భాగంగా, సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ నెల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన పింఛన్లను వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోడీ భాస్కర్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, అటువంటి ముఖ్యమంత్రి మళ్ళీ రావాలని ఆయన అన్నారు. అలాగే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ రావు, అర్హత గల అందరకీ పింఛన్లు మంజూరు చేయాలని ఆదేశించారని, దీనివలన ఎంతో మంది అర్హులకు పింఛన్లు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్దారులు వాలంటీర్లు ఉన్నారు.

ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా, సంతబొమ్మాళి మండలంలో ప్రజా ప్రతినిధులు నాయకులుకు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా సంతబొమ్మాళి మండలం జడ్పీటీసీ వసంత రెడ్డికి, హనుమంతుఆనాయుడుపేటలోగల వైయస్సార్ పార్టీ కార్యాలయం వద్ద, మండలంలోగల పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు వైస్ ఎంపీపీలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకులు (గోవిందరావు)కు,డోకి కామన్నపేటలో, ఆయన నివాసంవద్ద మండలంలోగల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా కార్యకర్తలు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రోటరీ సహాయం... పేదలకు వరం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట రోటరీక్లబ్ నూతన సంవత్సరం ప్రారంభం రోజు ఆదివారం చేపట్టిన భారీ సహాయ కార్యక్రమం పేదలకు వరమని చెప్పవచ్చు. సోంపేట చుట్టుప్రక్కల నివశిస్తున్న నిరుపేదలను గుర్తించి వారి ఉపాధికి అవసరమైన కుట్టుమిషన్లు, హైస్కూల్ చదువుతున్న బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందించి రోటరీక్లబ్ తన సేవాభావాన్ని చాటుకుంది. 54 మంది మహిళలకు కుట్టుమిషన్లు, 154 మంది బాలికలకు సైకిళ్లను క్లబ్ ప్రతినిధులు సోంపేటలో ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లా యుగంధర్, శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసిన మిషన్లు, సైకిళ్లే కాకుండా రెండో విడత మరింత మందికి అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. సేవా ప్రయాణంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు మిషన్లను సద్వినియోగం చేసుకుని చక్కనైన ఉపాధి పొందాలని కోరారు. బాలికలు తమ విద్యాభివృద్ధికి మరింత పట్టుదలగా చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్ నగిరి శరత్, కొర్ర రవికుమార్, టంకాల వెంకటరమణ, దుద్ది శ్రీనివాసరావు, మల్లా వెంకటరమణ, మల్లా జగన్మోహనరావు, దక్కత కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రజల కష్టాలను తెలుసుకొని అవి సమయానికి అమలు చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డియని హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెళ్ళి కేశవరావు అన్నారు. ఆయన ఆదివారం హరిశ్చంద్రపురం సచివాలయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును ఎంపీటీసీలు బగాది మాధవిదివాకర్, పూజారి సత్యంల అద్వర్యంలో పెంచిన పింఛన్లు రూ. 2750లు అవ్వాతాతలకు వీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేళ ఈ కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేస్తున్నారని, అందులో భాగంగా ఈ హామీని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామయ్య పుట్టుగ ఎమ్మెల్యే అశోక్ నివాసం వద్ద, బల్లి పుట్టుగ మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, జడ్పీ చైర్ పర్సన్ విజయమ్మ నివాసం వద్ద, కవిటి లో ఏపీజీబీసీ చైర్మన్ నర్తు రామారావు నివాసం, సిలగాం లోని గ్రామ సచివాలయం వద్ద ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, లోల్ల నారాయణమూర్తి కళ్యాణ మండపంలో, కవిటిలో జనసేన నాయకులు లోల్ల రాజేష్, మేజర్ పంచాయతీ సర్పంచ్ కవిట్లోని తన నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు, ఉద్యోగులు చేరుకొని నాయకులకు పుష్పగుచ్చాలు, మిఠాయిలు అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రామయ్య పుట్టుగలో ఎమ్మెల్యే అశోక్ నివాసం వద్ద కార్యకర్తలు అభిమానుల మధ్య ఎమ్మెల్యే అశోక్ కేక్ కట్‌చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.బల్లి పుట్టుగ లో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ నివాసం వద్ద జెడ్ పి చైర్పర్సన్ పిరియ విజయ సాయిరాజ్ అభిమానులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నుండి అధికారులు నాయకులు కార్యకర్తలు మండల అధికారులు నాయకులు చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. కవిటి వైఎస్సార్సీపీ కార్యాల యంలో నర్తు రామారావు చేతుల మీదుగా అభిమానులు కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ జనసేన నాయకులు లోల్ల రాజేష్ కార్యకర్తలు అభిమానులు కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సిబ్బంది నడుమ కేకును కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సిలగాంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావులకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఆయా పార్టీల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సందడిగా న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : నూతన సంవత్సర వేడుకలు ఆదివారం జరిగాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావును క్యాంప్ కార్యాలయంలో పాలక మండలి సభ్యులు, బోధనా బోధనేతర సిబ్బంది కలిసి గ్రీటింగ్స్ చెప్పారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేలా అందరూ కృషి చేయాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులుడాక్టర్ బుడుమూరు రాజేష్, దానేటిపద్మజ, మాజీ పాలకమండలి సభ్యుడు బరాటం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్‌కు వేదిక 'మారుతీనగర్'

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలోని మారుతి నగర్ ఒకటవ వీధి వాహనాలకు వేదికగా మారుతుంది. మారుతి నగర్ నుండి శ్రీదేవి థియేటర్‌కు వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చేయడం వలన వాహన దారులు, ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రజలు నడిచే మార్గంలో వాహనాలు నిలుపుదల చేయడం వల్ల, వేరొక వాహనం వెళ్ళటానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. అలాగే థియేటర్ వదిలే సమయంలో ఈ రహదారిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై స్థానిక ఎస్సై, వై. సింహాచలం స్పందించి, వీధి మధ్యలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని నగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

ఎంపీపీ అధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి,సర్పంచ్ రెడ్డి రామారావు స్వగృహ నందు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వైకాపా నాయుకులు, సర్పంచులు, కార్యకార్తలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సిబ్బంది ఎల్ఎన్‌పేట మండలం మోదుగువలస, ఆర్అండ్ ఆర్ కోలనీ నివాసంలో పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర వేడుకలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీపీ జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ఈఏడాది అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయుకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా తెరవే సాహితీ సమ్మేళనం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: తెలుగు రచయితల వేదిక ఆర్ధ్వర్యంలో 76వ నెల సాహితీ సమ్మేళనం స్థానిక శాంతినికేతన్ కళాశాలలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వర రావు, రఘుపాత్రుని వెంకట రమణమూర్తిల నిర్వహణలో ఘనంగాగా నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత్త జంధ్యాల శరత్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో 16 మంది కవులు పాల్గొని తమ కవితలు వినిపించారు. డా.బారువ కోమలరావు (తరువులు), తోట గోపాలరావు (డ్రగ్స్), ముట్నూరు ఉపేంద్రశర్మ(శుభాకాంక్షలు), ఆర్.వి.రమణమూర్తి (సంక్రాంతి సంబరాలు), ఐ.యన్. డి.ప్రసాద్ (ఎవరుగొప్ప?), ఇద్దిపావయ్య (కృషి చేస్తే విజయం), తంగి ఎర్రమ్మ (కవివర్యుల్లారా!), పి.వి.దుర్గా ప్రసాద్ (ఆశ.. శ్వాస), యం.రామకృష్ణ (నిజం పెరుమాళ్ళకే ఎరుక), యు.నాగేశ్వర రావు(రోగ నిరోధక శక్తి), భోగెల ఉమామహేశ్వర రావు(తెల్సుకో ఓటరన్నా), గుడిమెట్ల గోపాలకృష్ణ (నా వాళ్ళలో నేను), సోడవరం ఈశ్వర రావు(పద పద లక్ష్యం దిశగా), మంగిపూడి శ్రీనివాస రావు(ఆశీర్వచనం), కె.బి. రవికిరణ్ (పోలిక), కవితలు చదివి వినిపించారు.

రాజ్యాంగానికి విరుద్దంగా స్పీకర్ ప్రవర్తన

విశాలాంధ్ర-బూర్జ: బూర్జలో స్పీకర్ తమ్మినేని సీతారాం తొడకొట్టిన ఘటన చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తులు ఇలా ప్రవర్తించడం సరికాదని పలువురు ఆరోపిస్తున్నారు. బూర్జలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బూర్జ మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.గోవిందరావు అధ్యక్షతన శనివారం కన్వీనర్లు, వాలంటీర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మళ్లీ జగన్‌కే ఓటేస్తామని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళ తొడకొట్టి చెప్పిందని, ఆమెను అనుకరిస్తూ శాసన సభాపతి సీతారాం తొడ కొట్టారు. నారావారి పల్లెలో రెండెకరాల భూమి ఉండే చంద్రబాబు ఇప్పుడు పెద్ద కోటీశ్వరుడు ఎలా అయ్యాడని, ఆయన దగ్గర ఏమైనా మంత్ర దండం ఉందా.. ఉంటే దాన్ని ప్రజలకు అందిస్తే నిరుపేద అంటూ ఎవరూ ఉండరని పేర్కొన్నారు. తెదేపా వస్తే వాలంటీర్ వ్యవస్థను పీకిపారేస్తామని చెబుతున్నారని తెలిపారు. స్పీకర్ పదవిలో ఉంటూ తోడ కొట్టడం పై టిడిపి నాయకులు విమర్శించారు. ఉన్నతపదవులు ఉంటూ చేష్టలు చేయకూడదని అంటున్నారు విమర్శకులు. స్పీకర్ హెూదాను మర్చిపోయిన ఎలాంటి శ్టలు చేయడం ఆ పార్టీ వాళ్ళు నవ్వుకున్నారు.

గోతులమయం ఈ రోడ్డు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : అలికాం బత్తిలి రోడ్డు సరుబుజ్జిలి పోలీస్టేషన్ నుండి హిరమండలం వరకు పూర్తిగా గోతులుమయం అయింది, అయితే ముక్యంగా సరుబుజ్జిలి పోలీస్టేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు రోడ్డు గుర్తుపట్టడానికి కూడా వీలు లేనట్టుగా మారింది. వర్షం పడితే గుంతలు, వర్షం తగ్గితే విపరీతమైన దూళి, భరించ లేక పోటున్నాం అని స్థానికులు వాపోతున్నారు. శనివారం రాత్రి కాస్త వర్షం పడటం వలన హాయిగా ఊపిరి పీల్చుకున్నామని లేకుంటే ఊపిరి తీయటం కూడా కష్టంగా ఉందని అన్నారు. స్పీకర్ తమ్మినాన సీతారాంకు వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నా ఫలితం లభించలేదని వాపోయారు. అధికార మరియు ప్రతిపక్ష నాయుకులకు మాఓట్లు వస్తే చాలని మా ప్రాణాలు పోతున్నాయన్న స్పందించటం లేదని అన్నారు. అదికారులు ఎప్పటికప్పుడు తూతూ మంత్రంగా కసరు బుగ్గి పోసి చేతులు దులుపుకుంటున్నారని వాపోయారు. సరుబుజ్జిలి మండల నాయుకులు పదినిమషాలు రోడ్డుపై నిలబడితే మేము అనుభవిస్తున్న బాధ తెలిసేదని వారి నిస్సహాయతను వ్యక్త పరిచారు. ఇప్పటికయినా స్థానిక నాయుకులు, అధికారులు స్పందించాలని కోరుతున్నాం అన్నారు.

ఏపియమ్‌గా బాబూరావు

విశాలాంధ్ర-బూర్జ: వైయస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పి బాబూరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం డీఆర్డీఏలో ఏపియమ్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం బూర్జ మండలంలో పని చేసిన కె.రాము కోటబొమ్మాళి మండలానికి బదిలీపై వెళ్ళారు.

డయల్ యువర్ జేసీ

– పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం కొనుగోళ్లలో తలెత్తే సమస్యల పరిష్కరించుటకు డయల్ యువర్ జెసి కార్యక్రమాన్ని రేపు నిర్వహిస్తున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన జారీచేశారు. జనవరి 3 మంగళవారం ఉదయం 09.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు డయల్ యువర్ జెసి కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఫిర్యాదులు, సమస్యలు తెలియజేసే రైతులు 78933 00311 మొబైల్ నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. తదుపరి వారం నుండి ప్రతి మంగళ, శుక్ర వారాలలో ఉదయం గం.9.00 ల నుండి గం.10.00 ల వరకు డయల్ యువర్ జె.సి కార్యక్రమం ఉంటుందని ఆమె ఆ ప్రకటనలో వివరించారు. కావున జిల్లాలోని రైతు సోదరులందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

నూతన సంవత్సర వేడుకల్లో గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : విశాఖ-బి కాలనీలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం నియోజకవర్గ సీనియర్ నాయకులు గొండు శంకర్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందించి శంకర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మున్సబ్ పేటకు చెందిన 36 మంది లబ్ధిదారులకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలు అందించారు. వైఎస్సార్ జగనన్న కాలనీలకు సంబంధించి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, లబ్ధిదా రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తిచెయ్యాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరిస్తూ.. అధికార యంత్రాంగాన్ని సమన్వయ పరుచుకుంటూ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం లబ్ధిదారులంతా రెవెన్యూ శాఖా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త ఏడాది వేళ ఈ విధంగా ప్రభుత్వం తరపున ఇళ్ల పట్టాలు అందుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని అన్నారు. తహశీల్దార్ వెంకటరావు, ఎంపిపి అంబటి నిర్మల శ్రీనివాస్, అంబటి శ్రీనివాసరావు, రంది రాజారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తన క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఆయన సతీమణి గజలక్ష్మీ తనయుడు రామ్ మనోహర్ నాయుడు, కోడలు సుశ్రీ, మనుమడుతో కలిసి కేక్ కట్ చేశారు. కేక్ ను సతీమణి గజలక్ష్మికి తినిపించగా ఆమె తనయుడు రామ్‌మనోహర్ నాయుడుకి తినిపించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి ముఖ్యనేతలు, అభిమానులు, అధికారులు, అధికారులు అంతా కూడా పాల్గొని సందడి చేశారు.

అబ్బెబ్బె స్వీటా... వద్దే వద్దు

విశాలాంధ్ర-పోలాకి: నూతన సంవత్సర సందర్భంగా పలువురు అభిమానులు శ్రేయోభిలాషులు ప్రముఖులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఈ సందర్భంగా అభిమానులకు మిఠాయిలు కారం బూందీలు పంచిపెట్టుట ఆనవాయితీ. అయితే మిఠాయిలు పంచేటప్పుడు పలువురు కూడా అబ్బెబ్బే స్వీటా మాకు వద్దే వద్దు అనడంతో పలువురు ఆశ్చర్య పోతున్నారు. విషయానికి వస్తే కొంతమందిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉండడంతో తీపి తినలేకపోతున్నట్లు తెలిసింది. అయితే కాస్త కారం బూందైన తినండి అనడంతో కారంతో సరిపెట్టుకున్నారు. అయితే మధుమేహ వ్యాధి స్లో పాయిజన్‌గా వ్యాప్తి చెందడంతో వ్యాధిగ్రస్తులు ఆహార నియమాలను పాటిస్తున్నట్లు తెలుస్తుంది.

కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పోలాకి : ఇటీవల హిందూమత దేవుళ్లను అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న భక్తులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు మత విద్వేషాలు రెచ్చగొట్టిన బైరి నరేష్ ను తక్షణమే కఠినంగా శిక్షించాలని శ్రీరామయోగి ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బమ్మిడి విశ్వనాథం డిమాండ్ చేశారు. ఆదివారం ప్రకటన విడుదల చేశారు. సమాజం ఉద్ధరణ లోక కళ్యాణం కోసం చేస్తున్న మాలా దీక్షలను కించపరచడం హేయమైన చర్యని ఇటువంటి మతోన్మాదులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇటువంటి చర్యలను పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మండల పరిషత్ అధ్యక్షులు అంబటి నిర్మలా శ్రీనివాస్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మండల స్థాయి వైఎస్ఆర్ సీపీ అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జరుపుకున్నారు.

కోర్టులో న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస జూనియర్ సివిల్ కోర్ట్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం 2023 నూతన సంవత్సరం సందర్భంగా ఆముదాలవలస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ మణి కీ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు కలసి జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఏడాదిలో కోర్టు సిబ్బంది కుటుంబ సభ్యులకు న్యాయవాది కుటుంబ సభ్యులకు పోలీస్ కుటుంబ సభ్యులకు శుభం జరగాలని కుటుంబాలతో సుఖసంతోషాలు సౌభాగ్యాలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కనితి విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు వరాహ నరసింహులు అన్నమ నాయుడు ప్రసాదరావు సీతారాం కే త్రినాధ రావు కె.వి రమణ హెచ్ అచ్చం నాయుడు లతోపాటు న్యాయవాదులు పోలీస్ సర్కిల్ అధికారి పైడియ్యా, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ కే సునీల్ కుమార్, సరుబుజ్జిలి ,బూర్జ, ఆమదాలవలస ,పొందూరు ఎస్సైలు పాల్గొన్నారు.